శివ నవీన్ కుమార్ బెయిల్ తిరస్కరణ

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): అక్రమ ఆస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ సోదరుడు శివనవీన్‌కుమార్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఏసీబీ కోర్టు జడ్జి మహ్మద్ అఫ్రోజ్ అక్తర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీబీ పీపీ వాదనలను కోర్టు ఏకీభవించింది. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో బెయిల్‌ను తిరస్కరించడం జరిగిందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. మరోవైపు హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ మేనల్లుడు భరత్‌కుమార్, బినామిగా కొనసాగిన సత్యనారాయణ మూర్తిని అధికారులు విచారిస్తున్నారు. వీరిద్దరిపై ఉన్న ఆస్తులకు చెందిన రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలిస్తున్నారు. అధికారుల విచారణ తర్వాత మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది.

కొండాపూర్ బెటాలియన్‌లో క్వార్టర్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా

కొండాపూర్ బెటాలియన్‌లో..

రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు

టీఎస్ఎస్‌పీ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా

కొండాపూర్, ఫిబ్రవరి 15 : కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో అధికారులు, సిబ్బంది కోసం నూతనంగా 19 క్వార్టర్లను నిర్మించనున్నట్లు టీఎస్ఎస్‌పీ అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా పేర్కొన్నారు. గురువారం బెటాలియన్ ఆవరణలో రూ.13 కోట్లతో చేపట్టిన క్వార్టర్ల నిర్మాణ పనులకు ఆమె.. తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ రమేశ్, డీఐజీ సిద్ధిఖీ, కమాండెంట్ సి.సన్నీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బెటాలియన్‌లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బెటాలియన్‌లో మరో 19 క్వార్టర్లను అన్ని సౌకర్యాలతో నిర్మించేందుకు రూ.13 కోట్లతో పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు కె.సుబ్రహ్మణ్యం, డి. తులసీధర్, టి.ఈశ్వర్, బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్ల

మొదటి లెవల్ చెకింగ్ పూర్తి

మేడ్చల్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీ ప్యాట్ల ఫస్ట్ లెవల్ చెకింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో ఈ నెల 5న ప్రారంభించిన ఈ ప్రక్రియను పది రోజుల పాటు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. 26 మంది ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందం సహకారంతో.. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చెకింగ్ పూర్తి చేశారు. రెండు రోజుల పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం.. కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఏవీఎంలను గోడౌన్లలో భద్రపరిచి, సీల్ చేసినట్టు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.

పోలీస్ బెటాలియన్‌లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న ఏఐజీ వైద్యులు

పోలీస్ బెటాలియన్‌లో మెగా హెల్త్ క్యాంప్

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 15: యూసుఫ్‌గూడ టీఎస్ఎస్‌పీ ప్రథమ పటాలంలో గురువారం కమాండెంట్ పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్స్ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఏఐజీ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ సుజనా ప్రియ, డాక్టర్ చందన, డాక్టర్ అభినవ్, డాక్టర్ తిరుపతి స్వామి, డాక్టర్ రఘుతో పాటు వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నరేందర్ సింగ్, ఇతర అధికారులు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

CENTRAL EXCISE EMPLOYEES CO-OPERATIVE THRIFT & CREDIT SOCIETY LTD.,
REGD.NO: T.A.645, 5th FLOOR, GST BHAVAN, BASHEERBAGH, HYDERABAD - 4

ELECTION NOTICE

Elections to the posts of 11 Managing committee members of the society to be held on **28.02.2024**

S.No.	Programme	Date	Time	Venue
1	Filing of Nominations	19-02-2024 20-02-2024 21-02-2024	11 AM to 3 PM	At the seat of the Society O/o Customs & Central Tax, Room No 601, 5th Floor, GST Bhavan, L.B Stadium Road, Basheerbagh, Hyderabad – 04.
2	Scrutiny of Nominations	22-02-2024	11 AM to 3 PM	
3	Withdrawl of Nominations	23-02-2024	UP to 3 PM	
4	Date of Poll	28-02-2024	09 AM to 3 PM	Multipurpose Room, 5th Floor, GST Bhavan, Basheerbagh, Hyderabad

For further details contact the under signed. Hyderabad, Dt:15-02-2024

Sd/- T.VENKAT REDDY, Deputy Registrar of Co-op Societies / Election Officer, Ph: 9912801834

నెట్‌లో అశ్లీలతను షేర్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): ఇంటర్‌నెట్‌లో చైల్డ్ పోర్న్ సెర్చ్ చేసి, వాటిని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై షేర్ చేస్తున్న వెస్ట్ బెంగాల్‌కు చెందిన జంసెద్ ఎస్‌కేను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇంటర్‌నెట్‌లో బాలలకు సంబంధించిన అశ్లీలతకు సంబంధించిన వీడియోలు వెతికి, వాటిని ఇతరులకు షేర్ చేయడం నేరం. దీనిపై 2020లో సీఐడీ అధికారి ఇచ్చిన ఫిర్యాదుపై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎస్.నరేశ్ బృందం ఈ కేసు దర్యాప్తు చేపట్టి.. బెంగళూర్‌లో నిందితుడిని అరెస్ట్ చేసి, నగరానికి తరలించారు.

ఈవీఎం, వీవీప్యాట్ల గోడౌన్‌ను సీల్ చేస్తున్న అధికారులు

సౌత్- వెస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు తీసుకుంటున్న ఉదయ్ కుమార్ రెడ్డి

వేగం ప్రాణం తీసింది

ఒకరి మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మాదాపూర్, ఫిబ్రవరి 15: ద్విచక్ర వాహనంపై ముగ్గురు యువకులు ప్రయాణిస్తూ నిర్లక్ష్యం, అతి వేగంగా డ్రైవింగ్ చేసి చెట్టుకు ఢీ కొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం తెల్లవారు జామున మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన అజయ్ (27) బతుకుదెరువు కోసం వచ్చి.. విశాఖ ఇండస్ట్రీస్‌లో సేల్స్‌మన్‌గా ఉద్యోగం చేస్తూ బేగంపేటలోని పీజీ మెన్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గురువారం తెల్లవారు జామున అజయ్ జగిత్యాల జిల్లాకు చెందిన మరో ఇద్దరు స్నేహితులు శ్రీపాద శరత్, అందె అజయ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ముగ్గురు మాదాపూర్‌లోని ఖానామెట్ నుంచి నోవాటెల్ వైపు బయలుదేరారు. మార్గమధ్యలో న్యాక్ ప్రధాన గేట్ వద్ద ఉన్న 7 సిస్టర్స్ రెస్టారెంట్ సమీపంలో అజయ్ వాహనాన్ని అతి వేగంగా డ్రైవింగ్ చేయడంతో.. అదుపుతప్పి చెట్టుకు బలంగా ఢీ కొట్టాడు. దీంతో అజయ్‌కి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, శరత్, అందె అజయ్‌కి గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో రౌడీషీటర్ జిలానీ

హత్యలో పాల్గొన్న జిలానీ సోదరుడు.. విచారిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 15: యూసుఫ్‌గూడ సమీపంలోని ఎల్ఎన్‌నగర్‌లో పుట్టా రాము హత్య కేసులో కీలక పాత్ర పోషించిన ఇద్దరు రౌడీషీటర్లతో పాటు మరో ఇద్దరు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ నెల 7న అర్ధరాత్రి ఎల్ఎన్‌నగర్‌లో హిమాంబీకి చెందిన ఇంట్లో పుట్టా రాము దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడైన మణికంఠతో సహా మొత్తం 8 మంది నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. కాగా, బోరబండకు చెందిన రౌడీషీటర్ జిలానీతో పాటు అతడి సోదరుడు ఫారూక్, యూనిస్, ఫిరోజ్ కూడా పుట్టా రామును హత్య చేసిన వారిలో ఉన్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మణికంఠతో ఉన్న పాతకక్షలు, హిమాంబీతో పాటు ఆమె కూతురు నసీమాతో ఉన్న వివాదాలే పుట్టా రాము హత్యకు కారణమా..! లేకుంటే ఏవైనా భూమికి సంబంధించిన వ్యవహారాలు కూడా ఉన్నాయా..! అనే కోణంలో విచారిస్తున్నారు. ఈ హత్య కేసులో నిందితులుగా ఉన్న జిలానీపై గతంలో హత్యాయత్నం కేసు, అతడి సోదరుడు ఫారూక్‌పై హత్య కేసు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. పుట్టా రామును హత్య చేసిన తర్వాత నిందితులంతా కారులో పారిపోయారు. నిందితుల వద్ద నుంచి పూర్తి వివరాలు సేకరించి, శుక్రవారం అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హిమాంబీతో వీరికి ఉన్న సంబంధాలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.

కావాలనే కొందరు బురద జల్లుతున్నారు

బీటీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ గౌడ్

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 15: భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవోస్ గచ్చిబౌలి హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీపై కావాలనే కొందరు బురద జల్లాలని చూస్తున్నారని, అటువంటి వారి మాటలను సొసైటీ సభ్యులు నమ్మవద్దని సొసైటీ అధ్యక్షుడు, టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం అబిడ్స్‌లోని సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల భవిష్యత్తే లక్ష్యంగా బీటీ ఎన్జీవో హౌసింగ్ సొసైటీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఏపీఎన్జీవోలో ఉన్న సొసైటీ స్థలాన్ని సొసైటీ సభ్యులకు అప్పగించేందుకు బీటీఎన్జీవో నిరంతరం కృషి చేస్తుందన్నారు. వాట్సాప్ గ్రూప్‌లలో బీటీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీలో తవ్వకాలు చేపడుతున్నట్లు ఫొటోలు పెట్టి మరీ భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సొసైటీ సభ్యులందరూ సమన్వయంతో కృషి చేస్తే.. ఇటువంటి కుట్రలను తిప్పికొట్టవచ్చన్నారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రతినిధులు మల్లారెడ్డి, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రావుతో పాటు సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లకు సాయం

బెంగళూర్ మహిళ అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లకు కమీషన్ పద్ధతిలో బ్యాంకు ఖాతాను ఇచ్చిన బెంగళూర్‌కు చెందిన ఓ మహిళను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ కథనం ప్రకారం.. ఆసిఫ్‌నగర్‌కు చెందిన బాధితుడిని పార్ట్‌టైమ్ జాబ్ ఉన్నదంటూ నమ్మించి.. రూ. 5.84 లక్షలు సైబర్‌నేరగాళ్లు మోసం చేయడంతో సైబర్‌క్రైమ్ ఠాణాలో కేసు నమోదైంది. కేసు దర్యాప్తు చేపట్టిన ఎస్.నరేశ్ బృందం.. బాధితుడి డబ్బు డిపాజిట్టైన ఖాతాలను ఆరా తీయడంతో.. ఓ ఖాతా చెన్నైకి చెందిన ఒక మహిళదని గుర్తించారు. నిందితురాలు బ్యాంకు ఖాతాను తెరిచి.. దానిని 10 శాతం కమీషన్‌కు సైబర్ నేరగాళ్లకు అందించినట్లు దర్యాప్తులో తేలింది. ఆ ఖాతాలో రూ.10 లక్షలు డిపాజిట్ కాగా, మరిన్ని కేసులతో ఈ ఖాతాకు లింక్ ఉన్నట్లు పోలీసులు గుర్తించి, నిందితురాలిని అరెస్టు చేసి, నగరానికి తరలించారు.



రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను యజమానులకు అప్పగించిన రైల్వే అదనపు డీజీ మహేశ్ భగవత్

సత్ఫలితాలిస్తున్న సీఈఐఆర్ పోర్టల్

రైల్వే అదనపు డీజీ మహేశ్ భగవత్

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 15: సీఈఐఆర్ పోర్టల్ సత్ఫలితాలు ఇస్తున్నదని తెలంగాణ రైల్వే అదనపు డీజీ మహేశ్ భగవత్ అన్నారు. ఈ పోర్టల్ ద్వారా నెల రోజుల్లో 150 సెల్ ఫోన్లను రికవరీ చేశారు. గురువారం సికింద్రాబాద్ ఎస్పీ కార్యాలయంలో అదనపు డీజీ మహేశ్ భగవత్, రైల్వే ఎస్పీ షేక్ సలీమా ఆ ఫోన్లను యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా రైల్వే అదనపు డీజీ మహేశ్ భగవత్ మాట్లాడుతూ.. 2023, ఏప్రిల్ 19న రాష్ట్రంలో ప్రారంభించిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటి రిజిస్ట్రర్) పోర్టల్ ద్వారా చోరీకి గురైన 435 ఫోన్లను నేరస్తుల నుంచి రికవరీ చేసినట్లు తెలిపారు. రైల్వే స్టేషన్‌లో మొబైల్ ఫోన్ చోరీకి గురైతే వెంటనే www.ceir.gov.in లో లాగిన్ అయ్యి.. సీఈఐఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ నంబర్ నమోదు చేసి మొబైల్ ఫోన్‌ను బ్లాక్ చేయాలని ప్రయాణికులకు సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు వై. నర్సింహా, సాయి ఈశ్వర్‌గౌడ్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ మొబైల్ టీం సభ్యులను అదనపు డీజీ మహేశ్ భగవత్, రైల్వే ఎస్పీ షేక్ సలీమా అభినందించారు.

జైన్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌కు

10 లక్షల జరిమానా

తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్ తీర్పు

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): జైన్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌పై 2022లో శ్రీనివాస్ ఇనాల తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేశాడు. కమిషన్ సభ్యులు వి.వి.శేషబాబు, ఆర్.ఎస్.రాజశ్రీ చేపట్టిన విచారణ అనంతరం జైన్ హౌసింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్‌కు 10 లక్షల జరిమానా విధించింది. జరిమానాతో పాటు ఖర్చుల నిమిత్తం 3 లక్షలు, మానసిక బాధకు గురిచేసినందుకు లక్షాయాభై వేలు కలిపి మొత్తం డబ్బును 30 రోజుల లోపు చెల్లించాలని కమిషన్ తీర్పు వెల్లడించింది. 2022లో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. గచ్చిబౌలి ఖాజాగూడలోని జైన్స్‌కార్నర్‌టన్ క్రీక్ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నం.810 ఇంటి నిర్మాణాన్ని సదరు బిల్డర్ పూర్తి చేయలేదు. 2019లోపు ఫ్లాటును నిర్మించి, సర్టిఫికెట్ అప్పగించే విధంగా ఇద్దరం కలిసి ఒప్పంద పత్రంపై సంతకాలు చేశామన్నారు. ఇచ్చిన సమయంలోపు ఫ్లాటు నిర్మాణాన్ని పూర్తిచేయకపోవడంతో ఫిర్యాదుదారుడికి మొత్తం డబ్బును చెల్లించాలని పై విధంగా తీర్పును ప్రకటించారు.

వాహనాల వేలం

సిటీబ్యూరో: హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కారణాలతో పోలీసులు పలు వాహనాలు సీజ్ చేశారు. వాటిలో తిరిగి యాజమాన్యం స్వాధీనం చేసుకోని 2039 వాహనాలను బహిరంగ వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కార్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సీపీ సత్యనారాయణ తెలిపారు. ఈ వాహనాలను వేలం వేసే అంశంపై ఎవరికైనా అభ్యంతరముంటే సదరు వ్యక్తులు ఆయా వాహనాలకు సంబంధించిన యాజమాన్య పత్రాలతో నగర పోలీస్ కమిషనర్‌కు ఆరు నెలల్లో దరఖాస్తు చేయాలన్నారు. ఆయా వాహనాల వివరాలు www.hyderabadpolice.gov.inలో ఉన్నాయని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

BUSINESS OFFER

★ప్రముఖ రియల్ ఎస్టేట్ & బిల్డర్స్ కంపెనీలో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళిక ప్రతినెల Principal Amount & Profit Return ఇవ్వబడును. ఫోన్: 8464919899. NT-319733

★Wanted Distributors, Partners & Associates for Hyd., India's most trusted 153 Year Old Company looking for Expansion across Hyd. for NRI, VRs, Retired, HW, NBFC, Banking, MLM. Ph: 7989807514 / 8143650396. NT-319837

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ప్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★JB Serene City* (Phase-3) 267 Sq.yds. & Phase-4 Beside Club House 215 Sq.yds. Commercial & Sulthanpur (RCI Road), Balapur 120 Sq.yd. Plots Sale Call: 9700021777. NT-319839

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ప్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★Kundanpally Inside ORR Exit 8, Near Keesara, 200 Sq.yds. 2 Plots, East Facing Rs. 35,000/- per Sq.yard, Gated Community, Genuine Buyers Call: 9059163247. NT-313989

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

★అతి తక్కువ ధరలో ప్లాట్లు... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 121 చ.గజాల ప్లాట్ రూ. 1 లక్ష మాత్రమే పండ్ల మొక్కలతో... ఫ్రీ మెయింటెనెన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. Cont: 8500664291. NT-319963

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★Plot for Sale in Nagole Prime Location, 130 Sq.yds., North Facing, Full LRS paid, 1L per Sq.yd. (Negotiable). Ph: 8106971306 / 9959097993. NT-311535

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

LAND FOR SALE

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

HOUSE FOR SALE

★దిల్‌సుఖ్‌నగర్ గడ్డిఅన్నారం, 250 Sq.yds., తూర్పు ఫేస్‌గల ఇల్లు క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 8121539307 / 9032312690. NT-319962

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319437-All

FACULTY TEACHERS

★SAGE SCHOOL (CBSE), Uppal Road, Medipally Requires Experienced HM's, Administrators, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Pre-primary, Art, Computer, PET, Librarian, Skating. Attractive Salary, Walk-in-Interview on 17-02-2024 to 18-02-2024 from 9.00 PM to 3.00 PM. Ph: 9010802229 / 9908783168. NT-319964

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★పంజాగుట్ట, హిమాయత్ నగర్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & మాదాపూర్‌లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. ESI, PF కలదు. SBN సెక్యూరిటీ సర్వీస్, పంజాగుట్ట. Ph: 8790888171 / 8686847284. NT-319438

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

MACHINE FOR SALE

★బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

CHANGE OF NAME

★I, Smt. NAYABU BHUVANESHWARI DEVI, W/o. Nayabu Venkateshwar Rao, R/o. H.No. 1-52/2, Venkateshwara Colony, St.No. 1, Uppal, Medchal-Malkajgiri Dist.-500 039, TS. Changed My Name from NAYAB BHUVANESHWARI DEVI to NAYABU BHUVANESHWARI DEVI. NT-319965

★I, NAYABU VENKATESHWAR RAO, S/o. Nayabu Hanumanth Rao, R/o. H.No. 1-52/2, Venkateshwara Colony, St.No. 1, Uppal, Medchal-Malkajgiri Dist.-500 039, TS. Changed My Name from NAYAB VENKATESHWAR RAO to NAYABU VENKATESHWAR RAO. NT-319965

★I, PUTTA RAGHAV CHOWDARY, S/o. Aswin Kumar Putta, Born on 10-01-2013, Residing at H.No. 183, Plot No. 170, Kalyan Nagar Phase-I, Opp to AG Colony Main Gate, Hyderabad-500 038 have Changed My Name to MOPARTHY BHARGAV RAM CHOUDARY, vide the Telangana Gazette No. 114, Dated 28th August, 2019 at Hyderabad. NT-49711

LOST

★I, LINGALA SUNITHA REDDY, D/o. Ch.Janardhan Reddy, W/o. Lingala Ram Reddy, 56 yrs., R/o. Plot No. 82, Trimulgherry, Teachers Colony, Behind Water Pump House, Sec-bad, Hyd-500 015. I have Lost My Original Sale Deed bearing No. 11034/1992, Registered at SRO Hayathnagar, Dated 12-10-1992, has been stolen